సామాన్యుడి గొంతుగా.. సామాజిక సమర వేదికగా..

PM special

మన చౌరాస్తా

The Complete News way

సంపుటి : 02 | సంచిక : 142 | ఎడిటర్ : ఉప్పలంచి నరేందర్ | శనివారం, 11 అక్టోబర్ 2025 | పేజీలు : 4



## నడిరోడ్డుపై కారు దగ్ధం

- ముగ్గురికి త్రుటిలో ప్రాణాపాయం

3లో









# రైతు సంక్షేమమే సర్కారు ధ్యేయం



- ప్రధాని నరేంద్ర మోడీ
- ప్రధాన మంత్రి ధన్ ధాన్య కృషి యోజన, దల్హాన్ ఆత్మనిర్భతన్ మిషన్ పథకాలు ప్రారంభం
- వర్చువల్‌గా ప్రారంభించి సందేశంత తెలిపిన ప్రధాని
- జనగామలో పాల్గొన్న కలెక్టర్ రిజ్వాన్ బాషా, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

**జనగామ, మన చౌరాస్తా :**

రైతు సంక్షేమమే ధ్యేయంగా కేంద్ర ప్రభుత్వం పనిచేస్తుందని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా రూపొందించిన ప్రధాన మంత్రి ధన్ ధాన్య కృషి యోజన, దల్హాన్ ఆత్మనిర్భతన్ మిషన్ పథకాన్ని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ అక్టోబర్ 11 దేశంలో కొత్త ఇతిహాసం లిఖిస్తుందని, నేడు మహానుభావులు భారతరత్నలు జయప్రకాశ్ నారాయణ్, నానాజీ దేశ్‌ముఖ్ జయంతి అని గుర్తు చేశారు. ఈ ఇద్దరు మహానుభావులు దేశంలోని పేద ప్రజలు, రైతుల సంక్షేమం అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారని కొనియాడారు. వారి జయంతి సందర్భంగా భారత ప్రభుత్వ ఈ రెండు కొత్త పథకాలను తీసుకొచ్చింది తెలిపారు. ఈ పథకాల ద్వారా రైతులను భాగ్యశీలను చేస్తామన్నారు. మారుతున్న కాలనికి అనుగుణంగా వ్యవసాయరంగంలో మార్పులు చేసుకుంటూ ముందుకు సాగాలని, వ్యవసాయంతో పాటు దాని అనుబంధ రంగాలైన పశుపోషణ, మత్స్య పరిశ్రమను అభివృద్ధి చేయాలన్నారు. మంత్రి ధన్ ధాన్య కృషి యోజన పథకం జిల్లాల్లో ఉన్న కలెక్టర్లు కీలకంగా పనిచేయాలని సూచించారు. ఈ పథకం గ్రామీణ స్థాయి నుంచి పక్కా అమలు అయ్యే బాధ్యత వారిపైనే ఉందన్నారు. గ్రామాల్లో ఉన్న మట్టి, నీటి వనరుల ఆధారంగా ఎక్కడ ఏ పంటలు వేయాలనేది గుర్తించి, వాటి సాగుకు కృషి చేయాలన్నారు. అలాగే వ్యవసాయ అనుబంధ పరిశ్రమలపై కూడా దృష్టి పెట్టాలన్నారు. కాగా, ఈ పథకానికి జనగామ జిల్లా ఎంపికైన నేపథ్యంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రారంభ కార్యక్రానికి ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డితో పాటు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అంబికా సోని ఇతర జిల్లా ఉన్నతాధికారులు పాల్గొన్నారు. కేంద్రం తీసుకొస్తున్న ఈ పథకం పేదలు, యువత, రైతులు, మహిళల జీవితాలను మెరుగుపరచడం దోహదపడుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. వ్యవసాయం మాత్రమే కాకుండా మత్స్య సంపద, పశుసంవర్ధక తదితర రంగాలపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్టు పేర్కొన్నారు. స్కేల్, టెక్నాలజీ, సంస్థాగత బలాన్ని పెంచి, తద్వారా అన్ని రంగాల్లో సమగ్ర అభివృద్ధి కోసం ఈ పథకాన్ని తీసుకొచ్చారని కలెక్టర్ రిజ్వాన్ బాషా పేర్కొన్నారు. వచ్చే 6 సంవత్సరాల వరకు అమలు అయ్యే ఈ పథకంలో భాగంగా జిల్లాలో వివిధ శాఖ ల ద్వారా చేపట్టే వివిధ రకాల కార్యకలాపాలకు సంబంధించిన యాక్షన్ ప్లాన్‌ను త్వరలో రూపొందించనున్నారు. జిల్లా వ్యవసాయ అధికారి అంబికా సోని తో పాటు జిల్లా కో ఆపరేటివ్, జిల్లా ఉద్యానవన శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# పెండింగ్ పనులను పూర్తి చేయాలి

## కలెక్టర్ రిజ్వాన్ బాషా



**జనగామ, మన చౌరాస్తా :** పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ రిజ్వాన్ బాషా అధికారులను ఆదేశించారు. అదనపు కలెక్టర్ బెన్ష లోమ్ తో కలిసి కలెక్టర్, స్పెషల్ డిప్యుటీ కలెక్టర్, ఆర్డీవోలు, ఎల్‌డీఎం, కలెక్టరెట్ ఏవో, తహసీల్దార్లతో రెవిన్యూకి సంబంధించిన వివిధ అంశాలపై శుక్రవారం కాన్ఫెరెన్స్ హల్ లో సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ భూసేకరణకి సంబంధించి రైతులకు చెల్లించాలిసిన నష్ట పరిహారాన్ని త్వరగా అందించాలన్నారు. నష్ట పరిహారం చెల్లించేందుకు సంబంధిత రైతుల బ్యాంకు వివరాలను సేకరించేందుకు, వచ్చే సోమవారం నుంచి శుక్రవారం వరకు గ్రామ పరిపాలన అధికారులచే స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలన్నారు. భూ భారతి, సాదాబైనమాకి సంబంధించిన దరఖాస్తులను జాగ్రత్తగా క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి పరిష్కరించాలన్నారు.

### అంగన్ వాడీ కేంద్రాలపై సమీక్ష

కలెక్టర్ కార్యాలయ సమావేశపు హల్‌లో అంగన్వాడీ కేంద్రాల నిర్వహణ, పనితీరుపై కలెక్టర్ సంబంధిత అధికారులతో సమగ్రంగా సమీక్షించారు. కలెక్టర్ అంగన్వాడీ కేంద్రాల కార్యకలాపాల ప్రగతిని శాఖ అధికారులు, సిబ్బందితో సమీక్షిస్తూ.. ఆరోగ్యవంతమైన సమాజం కోసం పునాదిలోనే పౌష్టికాహారం అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. హాజరు శాతం పెరగాలని, తగ్గకూడదన్నారు. తగ్గితే అందుకుగల కారణాలు విశ్లేషించి తదనుగుణంగా చర్యలు తీసుకోవాలన్నారు. సమీక్ష సమావేశంలో ఆర్.బి.ఎస్.కె. డాక్టర్ అశోక్, సి.డి.పి.ఓ.లు, సూపర్ వైసర్ లు, పోషణ అభియాన్ సిబ్బంది పాల్గొన్నారు.

## గట్ల నర్సింగాపూర్ పాఠశాలలో మాక్ ఎన్నికలు

**భీమదేవరపల్లి, మన చౌరాస్తా :** మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు మాక్ ఎలక్షన్ నిర్వహించారు. స్థానిక సంస్థల ఎన్నికల తరహాలోనే స్కూల్ హెడ్ గర్ల్, హెడ్ బాయ్, హౌస్ కెప్టెన్ పోస్టుల కోసం బ్యాలెట్ పద్ధతిలో ఎన్నికలు జరిగాయి. విద్యార్థులే ఎన్నికల అధికారులు, సిబ్బందిగా వ్యవహరించగా ఉపాధ్యాయులు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు డి. రమేష్ మాట్లాడుతూ ఓటు హక్కు విలువ, ప్రజాస్వామ్య ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియజేయడమే ఈ కార్యక్రమం ఉద్దేశమని అన్నారు. ఎన్నికల నిర్వహణకు సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు పాటి లక్ష్మణ్, మాడుగుల నవీన్‌కుమార్ బాధ్యత వహించారు. హెడ్ గర్ల్‌గా గడిపే ఉత్తేజిత, హెడ్ బాయ్‌గా భూక్య జగదీష్, హౌస్ కెప్టెన్లుగా కోల వెంకటేష్, కంకట హర్షిత, బైరి అక్షయ, కొండ్ర చరణ్ ఎన్నికయ్యారు. మండల విద్యాధికారి ఎం. సునీత పాఠశాలను సందర్శించి విద్యార్థులు, ఉపాధ్యాయులను అభినందించారు. కార్యక్రమంలో కావేరీ పాలనాధికారి రామ్ కిషన్ రాజు, ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్, అశోక్ కుమార్, విజయకుమార్, స్వర్ణలత, కవిత, సంపత్ కుమార్, రాధిక, లలిత, రూప, అనిత, సంధ్యారాణి, రాంబాబు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## సెల్ టవర్ నిర్మాణ అనుమతి రద్దు చేయాలి

### కలెక్టరేట్ ఎదుట బాధితుల ధర్నా

**జనగామ, మన చౌరాస్తా :** సెల్ టవర్ నిర్మాణం అనుమతిని వెంటనే రద్దు చేయాలని ధర్మ కంచ స్వీపర్ కాలనీవాసులు కోరారు. ఈ మేరకు శుక్రవారం జనగామ కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించారు. ధర్మకంచ 13వ వార్డు స్వీపర్ కాలనీ ఖాళీ స్థలంలో ఇల్లు లేకున్నా అక్రమంగా హౌస్ నెంబర్ తీసుకొని ఆ స్థలంలో నిర్మిస్తున్న సెల్ఫోన్ టవర్ అనుమతులు రద్దు చేయాలని కోరారు. ఈ సందర్భంగా స్వీపర్ కాలానికి చెందిన బాధితులు పానుగంటి సువార్త, తోకల అన్నపూర్ణ, మారపల్లి ప్రేమలత, స్వప్న, పులి ప్రమీల మాట్లాడుతూ గత కొన్ని ఏళ్ల కింద మున్సిపాలిటీలో ఫోర్త్ క్లాస్ లేబర్ గా పనిచేస్తున్న తమ తల్లిదండ్రులకు ఇండ్లు నిర్మించుకునేందుకు ప్రభుత్వం కేటాయించి తమకు అప్పగించారని తెలిపారు. ఆనాటి నుంచి నేటి వరకు ఆట్టి స్థలంలో ఇండ్లు నిర్మించుకొని జీవిస్తున్నామని అన్నారు. కానీ ఈ స్థలంలోనే కాలనీ మధ్యలో ఉన్న పులి సుజాతకు చెందిన ఓపెన్ ప్లాట్ ఖాళీ స్థలంలో సెల్ టవర్ నిర్మించుకునేందుకు మున్సిపాలిటీ అనుమతి ఇచ్చిందన్నారు. బిల్డింగ్ పైన సెల్ టవర్ నిర్మించుకోవడానికి అనుమతి పొందగా అక్రమంగా ఖాళీ స్థలంలో నిర్మిస్తున్నారని తెలిపారు. ఈ నిర్మాణం అనుమతులను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ఈ విషయంపై జిల్లా కలెక్టర్ రిజ్వాన భాషా షేక్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో స్వీపర్ కాలనీవాసులు మాదారపు సుజాత, తిప్పారపు యాకూబ్, తోకల హరీష్, కోడిశాల హరీష్, బొట్ల శంకర్, చింతల సాయి, తూడి రంజిత్, గంగారపు కిషన్, ఎర్ర రాజు తదితరులు పాల్గొన్నారు.




## ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో ధర్నా

**కొమురవెల్లి, మన చౌరాస్తా :** జనగామ, హుస్నాబాద్ డిపోల నుంచి ఉదయం సాయంత్రం వచ్చే బస్సులు గ్రామంలోనికి రావాలని ఎల్లమ్మ గుడి చౌరస్తాలో మండల కార్యదర్శి కర్రోళ్ల లెనిన్ రాజ్ ఆధ్వర్యంలో శుక్రవారం ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు తేలు ఇస్తారి పాల్గొని మాట్లాడుతూ గ్రామంలో ఉదయం చేర్యాలకు పోయే విద్యార్థులు సుమారు వంద మంది వరకు ఉన్నారని బస్సులు గ్రామంలోకి రాపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, డిపో మేనేజర్లు స్పందించి గ్రామంలోపలికి బస్సులు వచ్చే విధంగా చూడాలని కోరారు. కార్యక్రమంలో మండల నాయకుడు సాయిలు, కానాగుల రాజు, సున్నం యాదగిరి, పాశం చంద్రయ్య, దయ్యాల అనిల్, చందు, భరత్, ప్రణీత్, అజయ్ కుమార్, మధు తదితరులు పాల్గొన్నారు.



## అర్షద్ కుటుంబానికి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి పరామర్శ

**జనగామ, మన చౌరాస్తా :** జనగామ జిల్లా కేంద్రంలోని 29వ వార్డు అధ్యక్షుడు ఎండీ అర్షద్ (42) శుక్రవారం ఆరోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న డీసీసీ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి పట్టణంలో అర్షద్ నివాసానికి వెళ్లి ఆయన మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. కొమ్మూరి వెంట జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, వివిధ మండలాల నాయకులు, పట్టణ కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

### మృతుడి కుటుంబానికి పరామర్శ

**బచ్చనపేట, మన చౌరాస్తా :** మండలంలోని బండ నాగారం గ్రామంలో ఇటీవల మృతి చెందిన చల్ల నర్సిరెడ్డి కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే, జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి శుక్రవారం పరామర్శించారు. నర్సిరెడ్డి మృతి చాలా బాధాకరం అన్నారు. ఆయన వెంట నాయకులు ఇజ్జగిరి రాములు, ఇప్ప శ్రీధర్ రెడ్డి, చల్ల సురేందర్ రెడ్డి, బత్తిని రాజలింగం, సుధాకర్ రెడ్డి, లక్ష్మారెడ్డి ఉన్నారు.



## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**స్టేషన్‌ఘన్‌పూర్, పాలకుర్తి :** స్టేషన్ ఘన్‌పూర్ టౌన్‌లో 33/11కేవి స్టేషన్ ఘనపూర్ టౌన్ విద్యుత్ ఉప కేంద్రంలో మరమ్మత్తులు చేస్తునందున శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఏఈ పగిడిముంతల శంకర్ అన్నారు. ఈ సందర్భంగా ఏఈ మాట్లాడుతూ ప్రతినెల రెండో శనివారం సబ్ స్టేషన్ మెంటనెన్స్ నెలవారి మరమ్మతులు చేస్తున్న కారణంగా శనివారం ఉదయం తొమ్మిది గంటల నుండి మధ్యాహ్నం పన్నెండు గంటల వరకు స్టేషన్ ఘనపూర్ మునిసిపల్ పట్టణ పరిధిలోని బస్టాండ్ మేన్ రోడ్, స్టేషన్ రోడ్, ఎస్సీ కాలనీ, గౌట్ హాస్పిటల్ ఏరియా, మాడల్ కాలనీ, బొడ్రాయ్ తోపాటు చాగల్ లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ వినియోగ దారులు సహకరించాలని కోరారు.



# 420 హామీల్లాగానే..
# 42 శాతం బీసీ రిజర్వేషన్లు

- కాంగ్రెస్‌వి అన్ని డ్రామాలే
- మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



**హనుమకొండ, మన చౌరాస్తా :** కాంగ్రెస్ 420 హామీల్లాగానే 42 శాతం బీసీ రిజర్వేషన్లు ఓ డ్రామా అని మాజీ మంత్రి దయాకర్ రావు అన్నారు. శుక్రవారం హనుమకొండలోని దయాకర్ రావు నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కోర్టును గౌరవించకుండా పొద్దుగాల నామినేషన్లు తీసుకొని సాయంత్రం నవ్వుల పాలయ్యే పరిస్థితి ఈ ప్రభుత్వానిదని అన్నారు. రాష్ట్రంలో కనీసం ఇద్దరు మంత్రులు కలిసి తిరిగే పరిస్థితి లేదని, ఎవరి కుర్చీ ఎవరు లాక్కుంటారనే భయంతో ఉన్నారని తెలిపారు. స్థానిక ఎన్నికలు నిర్వహించలేకనే ఏదో కోర్టు ఆపింది మేము బీసీల కోసం అన్ని చేశామని చెప్పుకోవాలని కాంగ్రెస్ కుట్ర పన్నిందని తెలిపారు. 55 ఏండ్లు కాంగ్రెస్ కేంద్రంలో అధికారంలో ఉండి బీసీల గురించి ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నించారు. బీసీల పట్ల ప్రేమ ఉంటే రిజర్వేషన్లపై కేంద్రంతో కొట్లాడండి, దానికి మేమంతా కలిసి వస్తామని అని తెలిపారు. ఈ రిజర్వేషన్ ప్రక్రియ సరిగా అమలుకాకనే బీహర్‌లో ఎన్నికలు ఆగిపోయాయి, మహారాష్ట్రలో ఎన్నికలు జరిగినా 18 రోజుల్లో ఎన్నికలు రద్దు అయ్యాయి. ఈ మాత్రం సోయి ప్రభుత్వానికి లేదా అన్నారు. ఈ రిజర్వేషన్ చట్టం ఆమోదం పొందకుండా ఎన్నికలు నిర్వహించి, మళ్లీ ఆ ఎన్నికలు రద్దు అయితే నష్టపోయేది బీసీ బిడ్డలు కాదా ఆవేదన వ్యక్తం చేశారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్యేలు తాటికొండ రాజయ్య, ఒడితల సతీష్ కుమార్, శంకర్ నాయక్, పాలకుర్తి నియోజకవర్గం, వర్ధన్నపేట నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## సుందరగిరిలో కారు దగ్ధం

### ముగ్గురికి త్రుటిలో ప్రాణాపాయం



**చిగురుమామిడి, మన చౌరాస్తా :** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామ పరిధిలో శుక్రవారం రాత్రి భయానక ఘటన చోటుచేసుకుంది. పెసరుపల్లె మూలమలుపు వద్ద కియా కారు అదుపుతప్పి చెట్టును ఢీకొని దగ్ధమైంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం జనగామ నుంచి కొండగట్టుకు ముగ్గురు యువకులు ప్రయాణిస్తుండగా అతివేగం కారణంగా కారు రోడ్డు పక్కన ఉన్న చెట్టును ఢీకొట్టింది. ఢీకొట్టిన కొద్దిసేపటికే షార్ట్‌సర్క్యూట్ వల్ల మంటలు చెలరేగి కారు మంటల్లో చిక్కుకుంది. వెంటనే అక్కడ గుండా వెళ్తున్న వాహనదారులు కారు డోర్లను పగలగొట్టి ముగ్గురిని బయటకు తీశారు. దీంతో త్రుటిలో పెద్ద ప్రమాదం తప్పింది. సమాచారం అందుకున్న చిగురుమామిడి ఎఎస్ఐ వీర తిరుపతి సిబ్బందితో చేరుకొని అగ్నిమాపక సిబ్బందిని సమాచారం అందించారు. ఫైర్ ఇంజన్ సిబ్బంది మంటలను ఆర్పేశారు. కానీ అప్పటికే కారు పూర్తిగా దగ్ధమైంది.

## డీఎస్సీ 2024 టీచర్ల వార్షికోత్సవ సంబురాలు



**నల్లబెల్లి, మన చౌరాస్తా :** డీఎస్సీ 2024 ద్వారా ప్రభుత్వ ఉపాధ్యాయులుగా ఎంపికైన టీచర్లు సర్వీస్లో చేరి సంవత్సరం అయిన సందర్భంగా సంబురాలు జరుపుకున్నారు. నల్లబెల్లి మండలానికి చెందిన డీఎస్సీ 2024 ఉపాధ్యాయులు పాఠశాల పని వేళలో ముగిసిన అనంతరం సంబురాలు నిర్వహించుకున్నారు. లక్షల మంది అభ్యర్థులు పోటీపడిన డీఎస్సీలో అత్యంత ప్రతిభ కనబరిచి ఉపాధ్యాయ ఉద్యోగం సాధించిన ఉపాధ్యాయులు ఒక సంవత్సర కాలంగా ప్రభుత్వ పాఠశాలను విద్యార్థులకు విద్యాబోధనలో తనదైన పాత్రను పోషించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన బడిబాట ఎఫ్ఎల్ఎన్ లాంటి విద్య అభివృద్ధి కార్యక్రమాల్లో సీనియర్ ఉపాధ్యాయులతో కలిసి చురుకైన పాత్రను పోషించారు. విద్యా బోధనలో ప్రభుత్వ మార్గదర్శకాలు, అధికారుల పర్యవేక్షణ, సీనియర్ ఉపాధ్యాయుల సూచనలు పరిగణలోకి తీసుకొని విద్యా బోధనలో వీరు తమదైన చురుకైన పాత్రను పోషిస్తున్న తీరును ఒకరినొకరు అభిప్రాయాలుగా వెలిబుచ్చుకున్నారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల అభ్యున్నతికి కృషి చేస్తామని, వారిలో సత్ప్రవర్తన పెరిగేలా పాటుపడతామని, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ప్రతిభావంతులైన పౌరులుగా తీర్చిదిద్దే కార్యాన్ని నెరవేరుస్తామని, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి నిర్విరామంగా కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమానికి పీఆర్టీయూ టీఎస్ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి నకిరెడ్డి మహేందర్, మండల అధ్యక్షుడు ఉడత రాజేందర్, ప్రధాన కార్యదర్శి బానోతు కృష్ణ, తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం మండల బాధ్యులు శేఖర్, గిరిధర్, శ్రీనివాస రాజు, సీనియర్ ఉపాధ్యాయులు రామ్మూర్తి, శ్రీదేవి, కళావతి, కూనమల్ల రాజన్ బాబు, టి.అనూష, కె.అనిత, ఎం.అనుష, యు.అనిత, మనోజ, భాగ్యశ్రీ, రజిత, శోభా, శ్రీలత, విజేత, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



## కానిస్టేబుల్ కుటుంబానికి బీమా చెక్కు అందజేసిన సీపీ

**హనుమకొండ, మన చౌరాస్తా :** రోడ్డు ప్రమాదం మరణించిన ఆర్మ్‌డ్ రిజర్వ్ కానిస్టేబుల్ కుటుంబానికి వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ రూ.5 లక్షల ప్రమాద బీమా చెక్కును కానిస్టేబుల్ భార్య కీర్తికి శుక్రవారం అందజేశారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఆర్మ్‌డ్ రిజర్వ్ కానిస్టేబుల్ విధులు నిర్వహిస్తున్న పి.హతీరామ్ గత సంవత్సరం మే నెల 10న రోడ్డు ప్రమాదంలో మరణించారు. మరణించిన కానిస్టేబుల్ కుటుంబానికి ప్రభుత్వం తరుపున అందజేయాల్సిన బెనిఫిట్లను సకాలంలో అందజేసేందుకు తగు చర్య తీసుకోవాల్సిందిగా సీపీ అధికారులను అదేశించారు. కార్యక్రమంలో అదనపు డీసీపీ రవి, సూపరింటెండెంట్ యాకుబ్ బాబా, సహాయకుడు తులసి పాల్గొన్నారు.



## బీసీ రిజర్వేషన్లపై బీజేపీ, బీఆర్ఎస్ వైఖరి దుర్మార్గం

### సీపీఐ నేత చాడ వెంకటరెడ్డి

**చిగురుమామిడి, మన చౌరాస్తా :** బీసీ రిజర్వేషన్లపై బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు స్పష్టమైన వైఖరి ప్రదర్శించకపోవడం దుర్మార్గమని, అణగారిన వర్గాల అభ్యున్నతికి అడ్డుపడుతున్నాయని సీపీఐ జాతీయ మాజీ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి విమర్శించారు. స్థానిక సంస్థల ఎన్నికలు జరగకపోవడంతో మూడు వేల కోట్లకు పైగా నిధులు నిలిచిపోయాయని తెలిపారు. శుక్రవారం చిగురుమామిడి మండలంలో జరిగిన సిపిఐ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ల అంశంపై కోర్టు స్టే కారణంగా ఎన్నికలు నిలిచిపోయాయని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలకు అడ్డంకులు సృష్టిస్తోందని, కేరళ రాష్ట్రం తరహాలో స్థానిక సంస్థలకు నిధులు, అధికారం అప్పగించాలని డిమాండ్ చేశారు. సీపీఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు అందె స్వామి తదితరులు పాల్గొన్నారు.

## అడ్డుకున్నది బీఆర్ఎస్, బీజెపిలే

**హనమకొండ, మన చౌరాస్తా :** రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు కాకుండా బీజేపీ, బిఆర్ఎస్ పార్టీలే అడ్డుకున్నాయని వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ అధ్యక్షులు నకిరే కంటి మోహన్ గౌడ్ ధ్వజమెత్తారు. శుక్రవారం హనుమకొండలో ఆయన ప్రకటన విడుదల చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం అమలు కాకుండా ఆ పార్టీలు కుట్రలు చేస్తున్నాయని విమర్శించారు. బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలంటే ఇంపీరికల్ డాటా అవసరమని హైకోర్టు చేసిన సూచనతో ప్రభుత్వం సైంటిఫిక్ గా అధ్యయనం చేసి జీవో9 తీసుకొచ్చిందని గుర్తు చేశారు.









# విద్యార్థులు లక్ష్యంతో చదవాలి

- **బాలికల కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.సునంద**
- **ప్రభుత్వ కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్ డే**

**జనగామ, మన చౌరాస్తా :** విద్యార్థులు ఉన్నతమైన లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరాలని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల జనగామ ప్రిన్సిపాల్ ఎస్. సునంద విద్యార్థులకు సూచించారు. శుక్రవారం జనగామలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలను నిర్వహించారు. కార్యక్రమానికి ధర్మ కంచ కళాశాల ప్రిన్సిపాల్ నాముని పావని కుమారి, కళాశాల చైర్మన్ గట్టు వెంకటేశ్వర్లు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. బాలికల కళాశాల ప్రిన్సిపాల్ ఎస్. సునంద మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలలోనే నాణ్యమైన విద్య



లభిస్తుందన్నారు. ప్రభుత్వ కళాశాలలో ఫిజిక్స్ వాలా, క్లాట్ వంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులకు పోటీ పరీక్షలలో విజయం సాధించడం కోసం మెరుగైన శిక్షణ అందివ్వడం జరుగుతుందన్నారు. విద్యార్థులకు ఏ విధమైన సమస్యలు ఉన్న స్టూడెంట్ కౌన్సిలర్లను గౌరవ ఇంటర్ విద్యా కమిషనర్ ఆదిత్య గారు నియమించి అన్ని సౌకర్యాలు విద్యార్థులకు అందేలా చర్యలు చేపట్టారని తెలిపారు. కళాశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ గట్టు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జనగామలో ప్రత్యేకంగా బాలికల ఇంటర్ మీడియట్ కళాశాలలో ఏర్పాటుచేసి నాణ్యమైన విద్యను ప్రభుత్వం అందిస్తుందని ప్రతి ఒక్కరు దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కళాశాలకు ఏ విధమైన సహాయ సహకారాలు కావాలన్నా అందించేందుకు కళాశాల డెవలప్మెంట్ కమిటీ తరఫున తాము ఎల్లవేళలా సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల ధర్మకంచ ప్రిన్సిపాల్ నాముని పావని కుమారి మాట్లాడుతూ విద్యార్థినిలు క్రమశిక్షణతో చదువుతూ భవిష్యత్ తరాలకు సేవ చేసే విధంగా ఉన్నతంగా ఎదగాలని కోరారు. ఇటీవల మనం చూసిన పోటీ పరీక్షలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులు ఎక్కువ శాతం ప్రభుత్వ కళాశాలలో చదివిన వారే గ్రూప్ వన్ ఆఫీసర్లుగా నిలిచారని తెలిపారు. కార్యక్రమంలో ధర్మకంచ జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఎం కనకయ్య, కళాశాల కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

# ఘనంగా సమాచార హక్కు చట్టం వేడుకలు



**స్టేషన్‌ఘన్‌పూర్, మన చౌరాస్తా :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సమాచార హక్కు చట్టం 2005 వేడుకలలో భాగంగా శుక్రవారం ఘనపూర్ స్టేషన్‌లోని రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. రెవెన్యూ డివిజనల్ అధికారి డి.ఎస్. వెంకన్న అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అన్ని శాఖల డివిజన్ స్థాయి అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ, సమాచార హక్కు చట్టం 2005 ప్రధాన ఉద్దేశం ప్రభుత్వ వ్యవస్థలో జవాబుదారీతనం, పారదర్శకతను తీసుకు రావడం అని వివరించారు. ఈ చట్టం ద్వారా ప్రజలకు ప్రభుత్వ కార్యకలాపాలపై స్పష్టమైన అవగాహన కలుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల డివిజన్ స్థాయి అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.






# ఆలోచనలు చాలా గొప్పగా ఉంటేనే విజయం సాధ్యం

**హనుమకొండ, మన చౌరాస్తా :** హన్మకొండ అశోక హోటల్లో డ్రీమ్ బిగ్ ఆడియో, వీడియో రిలీజ్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఫిజియోథెరపిస్ట్ అసోసియేషన్ స్టేట్ ప్రెసిడెంట్ లయన్ డాక్టర్ రామకృష్ణ పెరుమాండ్ల విచ్చేసి ఆత్మీయ ఆతిథుల మధ్య విడుదల చేశారు. డాక్టర్ రామకృష్ణ పెరుమాండ్ల మాట్లాడుతూ డా. రావుల రామకృష్ణ సినిమా పాటలు ఎంతో ప్రేరేపించాయని, ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి సమాజానికి ఉపయోగపడే సోషల్ భావాలు ఉన్న సినిమాలకు ప్రోత్సాహం ఇస్తున్నారని అన్నారు. ఆలోచనలు గొప్పగా ఉంటేనే విజయం సాధ్యమని, ఆలోచనలకు అనుగుణంగా కష్టపడి నిజాయితీతో పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ లయన్ డాక్టర్ ఒడితల రాము, లయన్ డా. శివరామకృష్ణ, లయన్ డా. సురేష్, లయన్ డా. ప్రకాష్, లయన్ డా. క్రాంతి కుమార్, డా. రాజ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

